Local body polls held late, CAG flays BRS govt

Koride.Mahesh
@timesgroup.com

Hyderabad: The Comptroller and Auditor General (CAG) in its report found fault with the previous BRS govt for not conducting elections to urban local bodies, especially municipalities and municipal corporations, and not holding ward committee meetings, which were not constituted in some cases, as per rules and 74th constitutional amendment.

"Election should be held within six months if the civic body is dissolved and before expiry of five-year term of municipal bodies," report said.

In Siddipet municipality there was a delay of 66 months, Khammam and Warangal 52 months, and Atchampet municipality 33 months . The term of municipal councils expired for 130 municipalities in July 2019 but polls were held in Jan 2020 due to delay in enactment of the new municipal Act by the govt and litigation on delimitation. GHMC polls were delayed for 14 months. CAG said in some civic bodies the committees were not constituted.


Ward committees should be formed in civic bodies with three lakh or more population.

The state govt in its reply to CAG claimed there was delay in constitution of ward committees and meetings could not be conducted at regular intervals due to pandemic. The govt added the ward committees were later formed in Meerpet and Nizamabad corporations and Kamareddy municipality.

CAG finds irregularities in BRS scheme benefits

Pensions to 2.3 L beneficiaries remained undisbursed

L. VENKAT RAM REDDY I DC
HYDERABAD, FEB. 15



An audit by the Comptroller and Auditor General of India (CAG) found multiple irregularities in the implementation of flagship direct benefit transfer (DBT) schemes of the previous BRS regime, including but not limited to Aasara pensions, Rythu Bandhu and Rythu Bima.

The report said, on average, pensions to 2.3 lakh beneficiaries — roughly six per cent of the total — remained undisbursed from April 2018 to March 2021.

A cross-check of Aasara beneficiaries and 'Samagra Kutumba Survey (SKS)' data revealed that 19 per cent of households that did not figure in the SKS data and 16 per cent of households ineligible for pension were included as beneficiaries, indicating ineffective verification and identification processes.

The CAG noticed irregular and inappropriate sanction of pensions, resulting in payment of ₹535.39 crore under the categories of disabled (₹71.90 crore), bidi workers (₹446.96 crore) and single women (₹1.70 crore) to more than one member in a household.Similarly, analysis of the Rythu Bandhu data from 2018 to 2020 by juxtaposing it with Aasara pension beneficiary details revealed that persons owning land more than the eligible limits — as prescribed in the Aasara pension rules — showed that undue benefits of ₹67.41 crore were given in the period.

Analysis of Rythu Bima data from August 2018 to February 2020, alongside Aasara beneficiary details, revealed that a pension benefit of ₹90 lakh was irregularly paid to 367 deceased beneficiaries beyond their date of death. Analysis of transport department data, as of May 2017, alongside Aasara beneficiary details, revealed that an undue benefit of ₹51.98 crore was passed on to ineligible beneficiaries having four-wheelers.

Analysis of stamps and registration data revealed that a benefit of ₹31.42 crore was extended to persons involved in the registration of assets of more than ₹10 lakh each. The beneficiaries identified as ineligible by the government were not weeded out, resulting in irregular payment of ₹1,175 crore to 2.02 lakh. Best Fingerprint Detection authentication failure for nine per cent of the beneficiaries in March 2021 resulted in payments through biometric authentication of the panchayat secretary.

TS trailing in edu., health expenditure

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 15

The CAG found Telangana state to be persistently lagging in expenditures on education and healthcare sectors, with eight per cent and four per cent allocations made respectively in the Budgets during the BRS regime. In 2021-22, despite increased revenue receipts (at 26 per cent), the state failed to register a revenue surplus for a third consecutive year while the BRS government continued to present "revenue surplus budgets" every year, the report stated.

As the state registered a revenue deficit, it had to borrow from the market. The state government will have to repay ₹2,52,048 crore in principal and interest on market borrowings by 2032-33, which would put significant pressure on government finances.

The other two fiscal targets, namely ratios of fiscal deficit to GSDP and total outstanding liabilities to GSDP, were also not achieved by the state in 2021-22. The revenue deficit of ₹9,335 crore was understated by ₹1,157 crore due to non-discharge of interest liabilities on account of certain misclassifications between revenue and capital expenditure, it stated.

Apart from its total liabilities of ₹3,14,663 crore, the state is also liable to pay principal and interest on account of its off-budget borrowings (OBB) to an extent of ₹1,18,955 crore.

Taking into consideration the OBB and other liabilities serviced from the state Budget, the ratio of debt to GSDP would be 37.77 per cent, which is 12.77 per cent higher than the set target of 25 per cent, as per FRBM Act. This is also 8.47 per cent above the norms of 29.30 per cent, as prescribed by the XV Finance Commission.

They noted that there was no progress in the apportionment of assets and liabilities between Andhra Pradesh and Telangana after 2018-19, indicating a lack of emphasis on apportionment.

FUNDS FOR 2BHK HOUSES DIVERTED

NABINDER BOMMALA I DC
HYDERABAD, FEB. 15

The CAG revealed that the BRS government failed to identify beneficiaries for the 2BHK scheme, rendering a purposeless expenditure of ₹3,983.68 crore incurred on the houses.

In the GHMC limits, out of the one lakh houses that were sanctioned, construction of 48,178 houses were completed, work underway in 45,735 units were in progress while construction of 6,087 were stopped midway or not taken up.

It said 96 per cent of completed houses remained unoccupied for periods from less than six months to more than 36 months, as government failed to identify beneficiaries. In the MA&UD department, there was an inordinate delay in completion of sewage treatment plant (STPs). Construction of STPs and underground drainage system in Suryapet municipality was awarded to Ramky Infrastructure Ltd in 2009 for ₹22.28 crore with an 18-month deadline. The contractor executed the works valued at ₹17.26 crore and was paid ₹16.21 crore in March 2018.

However, the government closed the work in the same month.

48% of 1L 2-BHKs completed, but not yet allotted in GHMC

Sunny.Baski@timesgroup.com

Hyderabad: Comptroller and Auditor General (CAG) of India's report has revealed several shortcomings in implementation of 2-BHK housing scheme in Greater Hyderabad with loan amount drawn kept idle/parked for some time and funds diverted for other schemes/institutions.

Administrative sanction for a lakh 2-BHK houses in GHMC area was accorded with project cost of ₹8,598 crore. The govt share, including Centre's, was limited to ₹7,365 crore. The remaining, ₹1,233 crore, was to be borne by GHMC. However, due to other financial commitments, GHMC requested Telangana State Housing Corporation Limited (TSHCL) to share liability. TSHCL released ₹250 crore for infra facilities.



NO SIGN OF 6K HOUSES

GHMC could not allocate its own funds towards 2-BHK scheme till March 2021. Audit noticed irregularities in all three sources of funding. Loan amount drawn from HUDCO loan were diverted/parked and remitted to state for other purposes. State lost out on govt of India's (GoI's) funds under Pradhan Mantri Awas Yojana (PMAY) due to non-identification of beneficiaries. State's own releases were deficient and part of financial burden was passed on to GHMC without mutual agreement. TSHCL had to repay other loans not related to 2-BHK scheme.

Its findings suggest there were no provisions for price escalation and infra costs, leaving unexpected liability on GHMC to meet extra expenditure over and above unit cost. The report, which was up to March 2021, said state delayed release of funds to executing agencies. Of lakh houses sanctioned in GHMC, construction of 48,178 (48%) houses was completed, 45,735 houses were at different stages , 6,087 houses were stopped.

అసలు కాదు... వడ్డీకే రూ.2.52 లక్షల కోట్లు

2032-33 నాటికి మనపైబడే భారం ఇది

- 2.02 లక్షల మంది అనర్హులకు ఆసరా పింఛన్లు
- రూ.1,175 కోట్ల అక్రమ చెల్లింపులు
- డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకంతో రూ. 4 వేల కోట్ల నష్టం
- ఇసుక తవ్వకాల్లో భారీగా అవకతవకలు
- గొర్రెల పంపిణీ పథకంలోనూ అనుమానిత మోసాలు
- దస్తావేజుల విలువ తగ్గించి రిజిస్ట్రేషన్లు
- గత ప్రభుత్వానికి కాగ్ వాతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంధోళన కరంగా ఉందని గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో పేర్కొంది. ఆర్థిక క్రమ శిక్షణ పాటించకుండా ఇష్టారీతిన అప్పులు చేయడం వల్ల భవిష్యత్‌లో రాష్ట్రంపై పెను ప్రభావం పడనుందని వెల్లడించింది. రూ.1.18 లక్షల కోట్ల బడ్జెట్ వెలుపలి అప్పులను వార్షిక పద్దుల్లో చూపించలేదని కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అప్పుల వడ్డీల కోసం తిరిగి అప్పులు చేయడం వల్ల అవి మోయలేని భారంగా మారాయని తెలిపింది. అప్పుల ద్వారానే లోటును భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించింది. ఇప్పటివరకు తీసుకున్న రుణాలకుగాను 2032-33 వరకు రూ.2.52 లక్షల కోట్ల వడ్డీల కోసం చెల్లించాల్సి వస్తుందని పేర్కొంది. ఈ భారం దీర్ఘ కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆసరా పింఛన్ల పంపిణీలోనూ అనేక అక్రమాలు జరిగాయని కాగ్ నివేదిక వెల్లడించింది. 2018-21 ఆర్థిక సంవత్సరాల మధ్య ఆడిట్ ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. ఆసరా, సమగ్ర కుటుంబ సర్వేల మధ్య 16 శాతం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోదానికి సంబంధించి సరైన విధానాన్ని పాటించలేదు. వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పింఛన్లలో రూ.535 కోట్ల అక్రమ చెల్లింపులు జరిగాయని కాగ్ ఈ సందర్భంగా తేల్చింది. మృతి చెందిన 367 మంది పేర్లను కూడా నుంచి తొలగించ కుండా అనేక నెలల పాటు పించన్లు అందించారు. భూస్వాములు, కార్యు ఉన్నవారికి కూడా చెల్లింపులు చేశారు. మొత్తంగా చూస్తే 2.02 లక్షల మందికి రూ.1,175 కోట్ల మేర అక్రమంగా చెల్లింపులు చేశారని పేర్కొంది.

డబుల్‌లో నిధుల దారి మళ్లింపు

గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం నిధులను దారి మళ్లించిందని, ఈ పథకం అమలు, ఆర్థిక నిర్వహణలోనే లోపం ఉందని స్పష్టం చేసింది. పట్టణ, గ్రామీణ పేదవారికి గౌరవప్రదమైన ఇండ్లను అందించేందుకు 100 శాతం రాయితీతో కూడిన రెండు పడకల గదుల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. అయితే ఈ పథకంలో లోటుపాట్లు ఉన్నాయని కాగ్ నివేదిక వెల్లడించింది. తీసుకున్న రుణ మొత్తాన్ని కొంత కాలం పాటు నిరర్థకంగా డిపాజిట్లలో ఉంచడంతోపాటు, నిధులను ఇతర పథకాలకు, సంస్థలకు దారి మళ్లించినట్లు తెలిపింది. దీంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకానికి సంబంధం లేని ఇతర రుణాలను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ తిరిగి చెల్లించిన పరిస్థితి వచ్చిందని ఆక్షేపించింది. జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన ఇండ్ల వల్ల రూ.4 వేల కోట్ల నష్టం జరిగినట్లు తేల్చింది. మంజూరు చేసిన లక్ష ఇండ్లకు గాను 48,178 ఇండ్ల పూర్తయ్యాయి. పథకం కోసం లబ్ధిదారులను గుర్తించకపోవడంతో, పూర్తయిన ఇండ్లలో 96 శాతం (46,442) ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించకుండా నిర్వహణ చేసిందనీ, నిర్మాణం పూర్తయిన ఇండ్లు ఖాళీగా ఉండడం వల్ల ఇప్పటి వరకు ఖర్చుచేసిన రూ.3,983.68 కోట్లు వడా అయ్యాయని తెలిపింది. ఈ రకంగా పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందించే లక్ష్యం నెరవేరలేదని కాగ్ తన రిపోర్ట్ లో పేర్కొంది.

ఇసుక తవ్వకాలపై కాగ్ ఆక్షేపణలు

ఇసుక తవ్వకాలపై కూడా కాగ్ టీఆర్ఎస్ ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. పేరుకే గిరిజన సంఘాలకు ఇసుక తవ్వకాల కాంట్రాక్టు ఇచ్చారనీ, కానీ నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు కాంట్రాక్టులు బదలాయించారని పేర్కొంది. సర్కార్ ఇసుక అక్రమాలను అడ్డుకోలేక పోయిందని తెలిపింది. ఇసుక తవ్వకాల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేవన్నారు. అధిక లోడ్‌లు వేసి ప్రజాధనానికి నష్టం చేశారని కాగ్ పేర్కొంది. ఇసుక రవాణా వాహనాలకు జీపీఎస్ లేదని వెల్లడించింది. అనుమతులు లేకుండా అధిక ఇసుక తవ్వకం, అక్రమ రవాణా జరిగిందన్నారు. పర్యావరణ రక్షణ కోసం ఎలాంటి చర్యలు లేవని కాగ్ తెలిపింది.

గొర్రెల పంపిణీ సక్రమంగా జరగలేదు

గొర్రెల పంపిణీ పథకం సక్రమంగా అమలు జరగలేదని కాగ్ తెలిపింది. కింది స్థాయి నుంచి పై వరకు అనేక అనుమానిత మోసాలు జరిగాయని వివరించింది. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో తనిఖీ చేయగా రూ. 253.93 కోట్ల మేర అక్రమాలు జరిగాయిని గుర్తించింది. కొన్నవాటినే తిరిగి కొనడం, నకిలీ ఇన్‌వాయిస్ సృష్టించడం లాంటి చర్యలకు పాల్పడ్డారని పేర్కొంది.

రిజిస్ట్రేషన్లలో అక్రమాలు

రిజిస్ట్రేషన్ శాఖ తీరును కాగ్ తప్పు పట్టింది. దస్తావేజుల రిజిస్ట్రేషన్లలో అనేక అవకతవకలు జరిగాయని తేల్చింది. కార్ట్ సెంట్రల్ ఆడిటెక్టర్ (సీసీఏ) అనే డిజిటల్ విధానం తీసుకొచ్చినప్పటికీ అనేక లోపాలుండటం వల్ల అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. మార్కెట్ విలువను తగ్గించి ఎడాపెడా రిజిస్ట్రేషన్లు చేశారని వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,456 దస్తావేజులను పరిశీలించగా 375 దస్తావేజుల్లో రూ.3.44 కోట్ల మేర తక్కువ లెక్కలు కట్టినట్లు తేల్చింది. ఒకే కంపెనీ తమ ఆస్తులను తనఖా పెట్టి ఒకటి కంటి ఎక్కువ ఆర్థిక సంస్థలనుంచి రుణాలు తీసుకున్నారు. ఒక సంస్థ తీసుకున్న రుణం రూ.673.46 కోట్లపై 0.5 శాతం కాకుండా ఒక్కొక్క దానిపై రూ.10,000 ఫీజును మాత్రమే వసూలు చేసినట్లు గుర్తించారు. దీని వల్ల మూడు కేసుల్లో రూ.3.36 కోట్లు తక్కువగా ఫీజు వసూలైనట్లు పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చేసిన తనిఖీల్లో 28 దస్తావేజుల్లో రూ.1.46 కోట్ల తక్కువ సుంకం విధించినట్లు గుర్తించారు. ఇలాంటి అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నారు.

స్థానిక సంస్థలకు అన్యాయం

రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా ప్రణాళిక సంఘాలుఏర్పాటు కాలేదని, స్థానిక అవసరాలు, ఉమ్మడి ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోవడంలో విఫలమైందంటూ గత సర్కార్ విధానాలను తప్పు పట్టింది. రాజ్యాంగ సవరణ ప్రకారం పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు విధులు బదిలీని ఉదహరించినప్పటికీ చాలా వరకు విధులను ప్రభుత్వం వివిధ శాఖలు, అనుబంధ సంస్థల ద్వారానే నిర్వహిస్తుందని తప్పు పట్టింది. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను ఇవ్వడం లేదని గత ప్రభుత్వ విధానాలను కాగ్ ఎత్తి చూపించింది. 2017 నుంచి 2020 వరకు ఆయా సంస్థలకు నిధుల విడుదల 50 శాతం తగ్గిపోయిందని, దీంతో పట్టణ ప్రాంత ఆర్థిక స్థితి ఆధ్వాన్నమైనట్లు గుర్తించింది.

అంతకు ముందు 14వ ఆర్థిక సంఘం గ్రాంటు కూడా రూ. 647 కోట్లు తగ్గాయనీ, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా ఆస్తుల బదిలీపై వసూలు చేసిన స్టాంపు డ్యూటీ నర్ చార్జ్ మొత్తం రూ.1,822 కోట్లు పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేయలేదని వెల్లడించింది. విద్యావైద్యంలో వెనక బడ్డామని 2022 మార్చి నాటికి ఆర్థిక పరిస్థితులను కాగ్ నివేదిక వెల్లడించింది. రెవెన్యూ రాబడి ఎక్కువగా చూపి, రెవెన్యూ లోటును తక్కువ చూపించారనీ, ప్రధానంగా విద్య వైద్యం మీద అతి తక్కువ ఖర్చు చేశారని కాగ్ తప్పు పట్టింది. మొత్తం వ్యయంలో విద్య మీద కేవలం 8 శాతం, ఆరోగ్యం మీద 4 శాతం మాత్రమే ఖర్చు చేశారని నివేదికలో పేర్కొన్నారు.

రెండు గదుల ఇళ్ల పథకంలో లోపాలు

● కాగ్ రిపోర్టులో వెలుగులోకి ● నిధులు ఇతర పథకాలకు దారి మళ్లింపు ! ● ఖర్చు చేసి, వృధా అయిన నిధులు రూ.3,983.68 కోట్లు

జీహెచ్ఎంసీ పరిధిలో గత ప్రభుత్వం నిర్మించిన రెండు పడకల ఇళ్ల పథకంలో భారీగా లోపాలున్నట్లు భారత కంప్రోల్టర్, ఆడిటర్ జనరల్ నివేదిక(కాగ్) వెల్లడించింది. గత ప్రభుత్వం 2015లో ప్రారంభించిన 2బీహెచ్కే ఇళ్ళపథకానికి సంబంధించిన నిధులు దారి మళ్లించినట్లు గుర్తించింది. ఏళ్లు గడిచినప్పటికీ అనువిధంగా పేదలకు రెండు పడకల ఇళ్లను అందించే లక్ష్యం నెరవేరలేదని కాగ్ నివేదికలో స్పష్టం చేసింది.

ప్రభన్యూస్, హైదరాబాద్ : మహానగరంలో గత ప్రభుత్వంలో చేపట్టిన రెండు పడకల ఇళ్ల పథకంలో భారీగాల లోపాలున్నట్లు కాగ్ రిపోర్టు గుర్తించింది. ప్రస్తుతం ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం కాగ్ రూపొందించిన రిపోర్టును శాసనసభకు సమర్పించింది. ఈ నేపథ్యంలో రెండు గదుల ఇళ్ల పథకం ఆర్థిక నిర్వహణలో లోటుపాట్లు ఉన్నాయని తెలిపింది. వందశాతం రాయితీతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని గత 2015లో ప్రారంభించిన విషయం తెలిసిందే. తీసుకున్న రుణ మొత్తాన్ని కొంతకాలం పాటు నిరర్థకంగా/డిపాజిట్లలో ఉంచడం, నిధులను ఇతర పథకాలు, సంస్థలకు దారి మళ్లించినట్లు జరిగిందని కాగ్ వివరించింది. ముఖ్యంగా టూబీహెచ్‌కే ఇళ్ళ పథకానికి సంబంధం



టీఎస్‌హెచ్‌సీఎల్ - తిరిగి చెల్లించాల్సి వచ్చిందని తెలిపింది. మరోవైపు హైదరాబాద్ మహానగర పాలక సంస్థ-జీహెచ్ఎంసీ- ప్రాంతంలో, జీహెచ్ఎంసీ మంజూరు చేసిన ఒక లక్ష ఇళ్ళకు గాను, కేవలం 48,178 ఇళ్ళ నిర్మాణం(48శాతం) మాత్రమే పూర్తయిందని కాగ్‌నివేదికవెల్లడించడం గమనార్హం. మరో 45,735 ఇళ్ళు నిర్మాణదశలో ఉన్నాయని తెలిపింది. కాగా.. సంవత్సరాలు గడిచినప్పటికీ (2020-21) నిర్మాణం పూర్తయిన ఇళ్ళు కేవలం 48,178 మాత్రమే ఉన్నాయి. ఇవి ఒక లక్ష ఇళ్ళను నిర్మించాలని అనుకున్న లక్ష్యంలో 50 శాతానికి కంటే తక్కువగా ఉన్నట్లు తెలిపింది. పథకం కోసం లబ్ధిదారులను గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందున పూర్తయిన ఇళ్ళలో 96 శాతం (44,442) ఇళ్ళు ఆరు నెలలకంటే తక్కువకాలం నుంచి 36 నెలలకు పైగా స్వాధీనం చేయకుండా ఖాళీగా ఉంచడంతో నిధులు వృధా అయ్యాయని కాగ్ తన నివేదికలో స్పష్టం చేయడం గమనార్హం. వృధా అయిన నిధుల్లో రూ.3,983.68 కోట్లున్నాయని వెల్లడించింది. ఇలా నాలుగు ఏళ్లు అయినా అనుకున్న విధంగా పేదలకు రెండు పడకల ఇళ్ళను అందించే లక్ష్యం నెరవేరలేదని స్పష్టం

అనర్హులకు 'ఆసరా'తో రూ.1,175 కోట్లు నష్టం

అర్హతలేని 2.02 లక్షల మందికి లబ్ధి కలిగిందన్న కాగ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ కేటగిరీల కింద అనర్హులకు ఆసరా పింఛన్లు అందుతున్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక పేర్కొంది. పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ కొందరు లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించినా కూడా వారిని జాబితా నుంచి తొలగించారని తెలిపింది. దీనితో 2021 మార్చి 31తో ముగిసిన (2020-21) ఆర్థిక సంవత్సరంలో 2.02 లక్షల మంది అనర్హులకు రూ.1,175 కోట్ల మేర అక్రమ చెల్లింపులు జరిగినట్టు తేల్చింది. కుటుంబ ఆదాయానికి సంబంధించిన సిస్టమ్‌లో అంతర్గతంగా కచ్చితమైన నియంత్రణలు లేవని.. దీనితో నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువ ఆదాయమున్నవారికీ లబ్ధి కలిగిందని తెలిపింది. సమగ్ర కుటుంబ సర్వే (ఎస్‌కేఎస్) డేటాలోని వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని 16శాతం కుటుంబాలకు ఆసరా పింఛన్లకు అర్హత లేదని స్పష్టమవుతోందని, అయినా పింఛన్ దరఖాస్తుల పరిశీలన, మంజూరు, గుర్తింపు ప్రక్రియలను సమర్థవంతంగా చేయలేదని తప్పుపట్టింది. 2018 ఏప్రిల్ నుంచి 2021 మార్చి మధ్య సగటున నెలకు 2.30 లక్షల (6 శాతం) మంది లబ్ధిదారులకు పింఛన్ల చెల్లింపు జరగలేదని పేర్కొంది.

'ఆసరా'లో అక్రమాలు

- 2.02 లక్షల మంది అనర్హులకు రూ.1,175 కోట్ల చెల్లింపులు
- అర్హత లేకపోయినా 16 శాతం కుటుంబాలకు పెన్షన్
- అప్లికేషన్లు, అర్హుల ఎంపిక ప్రక్రియ సరిగా జరగలేదు
- కాగ్ రిపోర్టులో వెల్లడి



04

35%(రూ.లక్షల్లో) ఇచ్చినట్లు పేర్కొంది.

పట్టణ స్థానిక సంస్థలకు పైసల్లేవు

రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌బీ)లు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని కాగ్ వెల్లడించింది. ఆరేళ్లలో 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లలో రాష్ట్రానికి రూ.647 కోట్లు తక్కువగా విడుదలయ్యాయని.. యూఎల్‌బీల పరిధుల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేకంగా వసూలు చేసిన రూ.1,822 కోట్ల సర్‌చార్జీలను నిధులను పట్టణ స్థానిక సంస్థలకు కేటాయించలేదని విమర్శించింది. గ్రాంట్ల కోత, సర్‌చార్జీ నిధులు కలిపి బకాయిలు రూ.2,469 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. నిధుల కేటాయింపుపై సిఫారసులు చేసే రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని 2015లో ఏర్పాటు చేశారని, అయినా.. 2018 దాకా సభ్యులను నియమించలేదని పేర్కొంది. రాష్ట్ర ఆర్థిక సంఘం 2020లో చేసిన సిఫార్సులనూ ప్రభుత్వం ఆమోదించలేదని గుర్తుచేసింది. యూఎల్‌బీల్లో ఆరేళ్లుగా 786 కోట్ల మేర ఆస్తిపన్ను బకాయిలున్నా.. వసూలు చేయలేదని, 45% సిబ్బంది కొరత ఇందుక్కారణమనిపేర్కొంది.